అభివృద్ధికి నిధులు విదిలించేనా?

హామీలు కన్నా అమలు గొప్పది. ఇది నెరవేరాలంటే చిత్తశుద్ధితో కూడిన ఆచరణ ఉండాలి. మరి అటువంటి ఆచరణ శుద్ధి రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాపై చూపుతుందా? లేక ఎప్పటి మాదిరిగానే అంకెల గారడీ, ఆపై మాటల మాయాజాలంతో ప్రజల్ని మభ్యపెడుతుందా? మరికొన్ని గంటల్లో వెలువడనున్న బడ్జెట్ కేటాయింపుల్లో తేలనుంది. ఈనేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి విజయనగరం జిల్లాకు ఒరిగేందేంతో? అంటూ సర్వత్రా చర్చనడుస్తోంది. శనివారం అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అభివృద్ధి, వెనుకబాటు, వనరులు, వాటి వినియోగం తదితర వాటిపై చర్చ నడుస్తోంది.

- అసంపూర్తిగా సాగునీటి ప్రాజెక్టులు
- వెంటాడుతున్న పారిశ్రామిక వెనుకబాటు
- మౌలిక సౌకర్యాలు, సేవారంగ అభివృద్ధి అంతంత మాత్రమే
- నేడే రాష్ట్ర బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యవసాయ ఆధారితమైనది. ఈ మాటకొస్తే కేవలం వ్యవసాయ రంగం మాత్రమే కాదు, ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా నీటి వనరులు అత్యంత కీలకం. నీరుంటే పంటలు పండుతాయి. నీరు లేకుండా పరిశ్రమల స్థాపన, వాటి మనుగడ కూడా అసాధ్యం. చివరికి సేవా రంగంలో రోడ్లు వేయాలన్నా, భవనాలు నిర్మించాలన్నా, హోటళ్లు, తదితర వ్యాపార లావాదేవీలు సాగించాలన్నా నీరే కీలకం. ఇంతటి ప్రాధాన్యతగల నీటి వనరుల అభివృద్ధికి నోచుకోవడం లేదు. తోటపల్లి, రామతీర్థసాగర్, జంఝావతి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి. వీటితోపాటు ఆండ్ర, పెద్దగెడ్డ, తాటిపూడి, వెంగళరాయసాగర్, వట్టిగెడ్డ, పెదంకలాం తదితర జలాశయాలు ఉన్నాయి. వీటికి తగినంతగా బడ్జెట్ కేటాయించడం లేదు. ముఖ్యంగా తోటపల్లి జలాశయం ద్వారా 64వేల ఎకరాల పాత ఆయకట్టును స్థిరీకరిస్తూనే, కుడి కాలువ ద్వారా అదనంగా 1,31,221 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు ఇప్పటికీ సగం విస్తీర్ణానికే నీరందిస్తోంది. ఏటా అరకొర నిధులు కేటాయించి, వాటిని కూడా ఖర్చు చేయకపోవడమే కారణం.

ఈ ఏడాది (2026-26 ఆర్థిక సంవత్సరం) రూ.519.1119కోట్లు కేటాయించాలని ప్రాజెక్టు అధికారులు ప్రతిపాదనలు పంపగా, ఆచరణలో ప్రభుత్వం రూ.47.81కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ నిధులు ఏమూలకూ సరిపోని పరిస్థితి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కాలువల నిర్మాణాలు, ఇతర పనుల కోసం రూ.279.96 కోట్లు, భూసేకరణకు రూ.55.81 కోట్లు, నష్ట పరిహారం, పునరావాసం కోసం రూ.119.10 కోట్లు, సిఎడిడబ్ల్యుఎంకు రూ.110.06 కోట్లు, నిర్వహణకు రూ.65 లక్షల చొప్పున మొత్తం రూ.565.58 కోట్లు అవసరం కానున్నట్టు తోటపల్లి ప్రాజెక్టు అధికారులు ప్రతిపాదనలు పంపిస్తే, కేవలం రూ.36.85 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇందులో ఖర్చు చేసింది కేవలం రూ.56లక్షలే.

రామతీర్థసాగర్‌పై అంతులేని నిర్లక్ష్యం

రామతీర్థసాగర్ పనులు గడిచిన కొన్ని దశాబ్దాలుగా ముందుకు సాగడం లేదు. 24వేల ఎకరాలకు సాగునీరు, విజయ నగరానికి తాగునీరు, భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు నీటి సదుపాయం కోసం లక్ష్యంగా తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు గత ఏడాది రూ.807.55 కోట్లు అవసరం కానున్నట్టు ప్రతిపాదనలు పంపగా రూ.68కోట్లు మాత్రమే కేటాయించింది. 2024-25లో గత ఏడాది రూ.533.18 కోట్లు కోరగా, రూ.28 కోట్లు మాత్రమే కేటాయించి ఆచరణలో రూ.18కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి కూడా ఏటా తగినంతగా నిధులు కేటయించలేదు. పెదంకలాం, మడ్డువలస జలాశయాలకు కంటితుడుపుగా నిధులు కేటాయించారు. జంఝావతి, పెద్దగెడ్డ, ఆండ్ర, ఒట్టిగెడ్డలకు పూర్తిగా నిధులు కేటాయించలేదు.

ఇక గిరిజన, మత్స్యకార ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు ఎండమావిగానే ఉంటోంది. దీంతో, వైద్యసేవల కోసం నిత్యం డోలి మోతలు తప్పడం లేదు. మత్స్యకారులకు గత ఏడాది వేట నిషేధ సమయంలో అందజేయాల్సిన ఆర్థిక సాయం ఇప్పటికీ ఇవ్వలేదు. జిల్లాలోని జీడిపిక్కలు, ఫెర్రో ఎల్లాయిస్, జూట్ పరిశ్రమలు మూతపడ్డాయి. మరోవైపు నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. ఈ హామీలన్నీ నెరవేరాలంటే ఉమ్మడి విజయనగరం జిల్లాకు చిత్తశుద్ధితో నిధులు కేటాయించడం ద్వారానే సాధ్యమౌతుంది. ఆచరణలో ఏ విధంగా ఉంటుందో శుక్రవారం నాటి బడ్జెట్ సమావేశంలో తేలనుంది.

శివరాత్రికి పటిష్ట బందోబస్తు : ఎస్‌పి

గుంపస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి మాధవరెడ్డి

ప్రజాశక్తి కొమరాడ

సాంకేతిక నిఘా, సమగ్ర భద్రతా చర్యలతో శివరాత్రికి విచ్చేసే యాత్రికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్‌వి మాధవ్ రెడ్డి అన్నారు. మండలంలోని నాగావళి, జంఝావతి నదుల సంగంలో ఉన్న గుంప సోమేశ్వర స్వామి ఆలయ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఎఒబి కూనేరు వద్ద ఉన్న చెక్ పోస్ట్‌ను పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులుల్లేకుండా దర్శనాలు జరిగేలా అల్లర్లు జరగకుండా ఎలాంటి బందోబస్తు ఏర్పాటు చేశారన్న విషయాలు స్థానిక పోలీసులు అడిగి తెలుసుకున్నారు. శివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసుశాఖ ఏర్పాటు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలన్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశించారు. రాత్రి సమయంలో నిర్వహించే జాగరణ కార్యక్రమాల దృష్ట్యా అదనపు గస్తీ ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద కదలికలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మఫ్టీలో పోలీసులను నియమించి, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. నేరాలను నియంత్రణకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, క్యూ లైన్స్ వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్స్ పరిశీలించి, పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గుంప శివాలయం నదీ పరివాహక ప్రాంతంలో ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పాచిపెంట : మండలంలోని పారమ్మకొండను శుక్రవారం ఎస్పీ ఎస్‌వి మాధవరెడ్డి సందర్శించారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా పారమ్మకొండ వద్ద జరగనున్న యాత్రకు భారీగా యాత్రికులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని కొండ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పటిష్ట బందోబస్తును సమీక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూ లైన్ వద్ద భారీకేడ్లు పరిశీలించారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య శిబిరాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమైన సాయం అందించేందుకు వాలంటీర్లను సిద్ధం చేయాలని తెలిపారు.

17న డీ-వార్మింగ్ డే

ప్రజాశక్తి - పార్వతీపురం

ఈనెల 17న జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రచార బ్యానరును ఇతర అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. పిల్లల్లో నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడే ప్రమాదం ఉందని, కావున అందరికీ విధిగా వేయించాలన్నారు. 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను వేయించాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ మాత్రల పంపిణీ పకడ్బందీగా జరగాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య, విద్యా, అంగన్‌వాడీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. డీ-వార్మింగ్ కార్యక్రమంలో పాల్గొనే అధికారులతో పాటు జిల్లా అధికారులు మరియు సిబ్బంది కూడా తప్పనిసరిగా మాత్రలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వై.నాగేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, భీమవరం బ్రాంచ్, 1వ అంతస్తు, డి.నెం.3-13-83, క్రాంతి రెసిడెన్సీ, ఓల్డ్ బస్టాండ్ దగ్గర, జెపి రోడ్డు, భీమవరం-534202

మా అత్యంత విలువైన కస్టమర్లకు ముఖ్య గమనిక

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, భీమవరం బ్రాంచ్ ప్రస్తుత పాత ప్రాంగణం: 1వ అంతస్తు, డి.నెం.3-13-83, క్రాంతి రెసిడెన్సీ, ఓల్డ్ బస్టాండ్ దగ్గర, జెపి రోడ్డు, భీమవరం-534202 నుండి సుమారు 1000 మీటర్ల దూరంలో ఉన్నటువంటి నూతన ప్రాంగణము గ్రౌండ్ ఫ్లోర్, సియమ్ఆర్ షాపింగ్ మాల్ ఎదురు, డి.నెం. 16-2-240, పిపి రోడ్డు, పోలీస్ బొమ్మ సెంటర్, భీమవరం-534201 చిరునామాలోనికి 02.03.2026 తేదీనుండి మార్చబడుతుందని మాకు అత్యంత విలువైన కస్టమర్లందరికీ తెలియజేయడమైనది. సదరు నూతన ప్రాంగణంలో అన్ని రకాల బ్యాంకింగ్ వ్యాపారాలను నిర్వహించబడతాయి. లాకర్లను నూతన ప్రాంగణానికి మార్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటామని మా భీమవరం బ్రాంచ్‌లోని లాకర్ హోల్డర్ కస్టమర్లందరికీ తెలియజేస్తున్నాము. ఏదేమైనప్పటికీ, షిఫ్టింగ్ సమయంలో ప్రమాదం మరియు నష్టాన్ని తగ్గించడానికి, లాకర్ నడుపాయం ఉన్న కస్టమర్లందరూ బ్రాంచ్ మేనేజర్‌ను మొబైల్ నెంబర్: 9515100816 ద్వారా సంప్రదించి 26.02.2026 తేదీన లేదా అంతకు ముందుగా మీ లాకర్‌లలో ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకొని, మరలా లాకర్‌లను నూతన ప్రాంగణములోకి మార్చిన తర్వాత తిరిగి డిపాజిట్ చేసుకోవలసినదిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. ఈ విషయంలో మీకు కలిగిన అసౌకర్యానికి మేము హృదయపూర్వకంగా చింతిస్తున్నాము మరియు మా ఉత్తమ సేవలను మీకు ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇస్తున్నాము.

పాత శాఖ చిరునామా	నూతన శాఖ చిరునామా
1వ అంతస్తు, డి.నెం.3-13-83, క్రాంతి రెసిడెన్సీ, ఓల్డ్ బస్టాండ్ దగ్గర, జెపి రోడ్డు, భీమవరం-534202	గ్రౌండ్ ఫ్లోర్, సియమ్ఆర్ షాపింగ్ మాల్ ఎదురు, డి.నెం. 16-2-240, పిపి రోడ్డు, పోలీస్ బొమ్మ సెంటర్, భీమవరం-534201

తేది: 13.02.2026
ప్రదేశము: భీమవరం
సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, భీమవరం బ్రాంచ్

AMBICA AGARBATHIES AROMA & INDUSTRIES LIMITED
CIN:L24248AP1995PLC020077
Regd Office : Sankar Towers, Power pet, Eluru, West Godavari Dist Andhra Pradesh-534002,

31.12.2025తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	5,522.63	12,388.10	3,755.62
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	89.85	366.26	50.68
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	89.85	366.26	50.68
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	56.28	263.15	37.69
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	111.96	318.83	37.69
6	ఈక్విటీ వాటా మూలధనం	1,717.74	1,717.74	1,717.74
7	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/-చొప్పున)			
	(ఎ) బేసిక్	0.65	1.86	0.22
	(బి) డైల్యూటెడ్	0.65	1.86	0.22

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(లు) వెబ్‌సైట్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

అంబికా అగర్‌బత్తిస్ అరోమా & ఇండస్ట్రీస్ లిమిటెడ్
సం/-
అంబికా క్రిష్ణ
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: ఏలూరు
తేది: 13-0-2026

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ కార్యాలయం : నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్న సలై, చెన్నై-600002.

స్వాధీనతా నోటీసు
(సెక్షన్ రూల్ 8 (1) క్రింద-స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెసర్స్. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీఎన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క (రూల్ 3)తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలను పిలువడమైనది. రుణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూలు 8 తో చదువుతూ సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెసర్స్.ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తీసుకున్న తేది
1.	LOAN No.: SEELURR0435803 శాఖ : ఏలూరు రుణగ్రహీత పేరు : శ్రీ/శ్రీమతి. లగు రవి, హామీదారుల పేరు : శ్రీ/శ్రీమతి. లగు కుమారి	పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపుడి రిజిస్ట్రీ, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ మరియు గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.558/2 లో రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ డో.నం.7-1-332, మూల్యాంకనం నం.1142011233 (ట్యాక్స్ రసీదు ప్రకారం) కొలిచే పరిధి 196.8 చ.గ.లు. క్రింది విధంగా ఉన్న సరిహద్దులు: ఉత్తరం : రోడ్డు, దక్షిణం : లగు అరుణ్ కుమార్ ఇల్లు, తూర్పు : రోడ్డు, పడమర : గూల సామ్యూల్ సైట్.	21.08.2025 and Amount Rs.15,86,268	09.02.2026
2.	LOAN No.: SEELURR0394407 / SLELURU0409401 శాఖ : ఏలూరు రుణగ్రహీత పేరు : శ్రీ/శ్రీమతి. గుజ్జల వెంకట వాసు, హామీదారుల పేరు : శ్రీ/శ్రీమతి. గుజ్జల చాముండేశ్వరి	ఆర్.ఎస్. సర్వే నెం.126 ద్వారా కవర్ చేయబడిన నివాస ఆస్తి బేరింగ్ డో.నం.10-2 అసెస్‌మెంట్ నెం.605 కొలత 120 చదరపు గజాలు లేదా 100.335 చదరపు మీటర్లు, కొమడోవోలే గ్రామం, కొమడోవోలే గ్రామ పంచాయితీ, ఏలూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఉత్తరం : యమ్మల శ్రీనివాసరావు సైట్, దక్షిణం : డ్రైనేజి, తూర్పు : రోడ్డు, పడమర : మూరల మంగమ్మ ఆస్తి.	17.10.2025 and Amount Rs.13,24,013	09.02.2026

తేది : 14.02.2026
ప్రదేశం : రాజమహేంద్రవరం
సం/- అధీకృత అధికారి
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED
రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరయు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రూల్ (3)తో).

మీ అభ్యర్థన మేరకు, క్రింద పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకుకు అనుకూలంగా భద్రతా వడ్డీని సృష్టించే వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయం ద్వారా కాలానుగుణంగా వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేశారు. బ్యాంకుకు అనుకూలంగా భద్రతా వడ్డీని సృష్టించే టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా మీరు తనఖా పెట్టిన ఆస్తి (లు) వివరాలను ఇక్కడ పేర్కొనబడింది. మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించారు. బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాన్ని చెల్లించమని కోరుతూ రిజిస్ట్రార్ పోస్ట్ పంపిన డిమాండ్ నోటీసులను పోస్టల్ విభాగం తిరిగి ఇచ్చినందున, ఈ నోటీసు జారీ చేయబడింది.

క్ర. సం.	దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు, హామీదారుల పేరు/ఖాతా. నం	బాకీ రూ.లలో
7.	1.మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ఎగ్ డీలర్స్, దాని యజమాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు: పొట్లూరి వెంకటేశ్వరరావు, షాప్ నెం.26, టౌన్ హాల్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534211. 2. శ్రీ పొట్లూరి వెంకటేశ్వర రావు, తండ్రి. పొట్లూరి పార్థ సారథి, డోర్ నెం.2-23-11, విల్లా నం.39, రామ్‌కీ పెర్ల్,హెచ్‌ఎమ్‌టి హిల్, శాతవాహన కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500072 3. శ్రీమతి. పొట్లూరి సంధ్య, భర్త పొట్లూరి వెంకటేశ్వరరావు, డోర్ నం.2-23-11, విల్లా నం.39, రామ్‌కీ పెర్ల్, హెచ్‌ఎమ్‌టి హిల్, శాతవాహన కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ తెలంగాణ - 500072 లోన్ అకౌంట్ నం. 924060053061806 డిమాండ్ ప్రకటన తేది:-27-01-2026 ఎన్‌పిఎ తేది: 29-12-2025	రూ.2,56,02,603/- (రెండు కోట్ల యాభై ఆరు లక్షల రెండు వేల ఆరు వందలు మూడు రూపాయలు మాత్రమే) లోన్ ఖాతా కింద నెం.924060053061806 మొత్తం 20/12/2025 నాటికి బకాయి రావల్సివుంది.

సమానమైన తనఖా అందించిన ఆస్తులు:-ఆస్తి-1: 574.5 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న స్థలం, 861.25 చ.అ.ల కొంత గల ఆర్సిసి భవనం మరియు 48 చ.అడుగుల బాత్‌రూమ్‌లు, డోర్ నెం.4-4-355సి కలిగి ఉంటాయి. మూల్యాంకనంనం.1142004589, జంగారెడ్డిగూడెం టౌన్, జంగారెడ్డి గూడెం మునిసిపాలిటీ, జంగారెడ్డి మంగప్రసాద్ ఇల్లు పడమర: 15 అడుగుల వెడల్పు పంచాయితీ రోడ్డు ఉత్తరం: జెట్టీ సిరునాథరావు ఇల్లు ఆస్తి-2: 484 చ.గజాలు, లేదా ఎకరాలు. 2.26 సెంట్లలో ఎకరాలు. 0.10 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం ఆర్‌సిసి భవనం గ్రౌండ్ ఫ్లోర్ 572 చ.అ.గు.లు, మరియు బాత్‌రూమ్‌లు 45 చ.అ.గు.లు, మొదటి అంతస్తు 351 చ.అ.గు.లు, మరియు బాత్‌రూమ్‌లు 20 చ.అ.గు.లు, బేరింగ్ డోర్.నం.1-1-127, కొత్త డోర్ నం.1-5-304, మూల్యాంకనం నం.1142007809, జంగారెడ్డిగూడెం టౌన్, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లాకు చెందిన ఆర్.ఎస్.నం.277/2 పరిధిలోకి వచ్చింది మరియు దీని సరిహద్దులు:తూర్పు: పదాల గణపతి యొక్క స్థలం దక్షిణం: మేడికొండ రామారావు యొక్క సైట్ పడమర: మేడికొండ వెంకటరావు యొక్క స్థలం ఉత్తరం: రహదారి ఆస్తి-3: 157 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం, ఆర్‌సిసి భవనంతో పాటు గ్రౌండ్ ఫ్లోర్ కొలత 709.33 చ.అ.గు.లు, మొదటి అంతస్తు కొలత 709.33 చ.అ.గు.లు, మరియు రెండవ అంతస్తు 709.33 చ.అ.గు.లు, మొత్తం ప్లింత్ ఏరియా 2028 చ.అ.గు.లు, బేరింగ్ డోర్ నం.16-1-134, మూల్యాంకనం నం.1142012456, జంగారెడ్డిగూడెం టౌన్, జంగారెడ్డి మున్సిపాలిటీ జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా కు చెందిన ఆర్.ఎస్.నం.277/2 కవర్ చేయబడింది.
మరియు సరిహద్దు: తూర్పు: 33 అడుగుల వెడల్పాటి రోడ్డు దక్షిణం: 5 గజాల వెడల్పు రోడ్డు పశ్చిమం: సలపరెడ్డి రామి యొక్క సైట్ ఉత్తరం: రాజన సాయనారాయణ స్థలం

పైన పేర్కొన్న వ్యక్తి/లు మీరు చెల్లించాల్సిన మొత్తాన్ని భవిష్యత్తులో వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులతో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఈ నోటీసు ప్రకారం పైన పేర్కొన్న ఖర్చులు. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు పేర్కొన్న చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల కింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. ఈ నోటీసు ఏదైనా ఇతర చట్టంలోని నిబంధనల ప్రకారం అవసరమని భావించే ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించే బ్యాంకు హక్కుకు ఎటువంటి భంగం కలిగించదు.

తేది : 14.02.2026 ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

GRIHUM HOUSING FINANCE LIMITED
నమోదిత కార్యాలయం : 6వ అంతస్తు, బి బిల్డింగ్, గంగా ట్రూనో, లెహెగావ్, పూణె, మహారాష్ట్ర-411014
బ్రాంచ్ ఆఫ్ యూనిట్ : 2వ అంతస్తు, శ్రీ దీప్తి టవర్, డోర్ నెం. 13-1-51, సూర్యారావుపేట్ మెయిన్ రోడ్డు, కాకినాడ - 533004

ఇ-వేలం - విక్రయ నోటీసు
సర్వాసీ యాక్ట్ క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ది "యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు.